తెలుగు దినపత్రిక
jayabheridaily.com
ప్రభాత
# జయభేరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
సంపుటి : 01
సంచిక : 225
పేజీలు : 5
వెల : 4
మల్కాజిగిరి
శనివారం, 30-03-2024

KISHAN COMPUTERS
SALES & SERVICE
Computers, Laptop Repair
Mother Board Repair,
Printers Repair,
Catrige Refilling,
New Catriges,
Ink Bottles, Accessories

Near MRO Office, Opp. Shamirpet Lake,
Shamirpet Mandal, Medchal Dist.
Cell: 80994 82143, 99488 05009

## ఏఐ అనేది ఓ మ్యాజిక్ టూల్

### సరైన విధంగా వాడుకోవాలి - బిల్ గేట్స్.. ప్రధాని మోదీ



జయభేరి, న్యూఢిల్లీ, మార్చి 29:

ప్రధాని నరేంద్ర మోదీ, మైక్రోసాఫ్ట్ కో ఫౌండర్ బిల్ గేట్స్ తో ఇంటరాక్ట్ అయ్యారు. ఏఐ టెక్నాలజీ నుంచి డిజిటల్ చెల్లింపుల వరకూ పలు కీలక అంశాలపై మాట్లాడుకున్నారు. ఈ క్రమంలోనే ప్రధాని మోదీ ఏఐ టెక్నాలజీ గురించి ప్రస్తావించారు. సరైన ట్రైనింగ్ ఇవ్వకపోతే ఈ సాంకేతికతను చాలా మంది

...మిగతాది 2 లో



## రాంగ్ ట్రాక్ లో కేటీఆర్..?

జయభేరి, హైదరాబాద్, మార్చి 29 :

లోక్సభ స్థానాల వారీగా చేస్తున్న సమీక్షా సమావేశాల సందర్భంగా అగ్రనేతల వ్యవహారశైలిపై బీఆర్ఎస్ క్యాడర్లో అసంతృప్తి కనిపిస్తోంది. కేటీఆర్ నియోజకవర్గాల వారీ సమీక్ష సమావేశాల్లో రేవంత్ రెడ్డిని తిట్టి... ఎన్నికల్లో దున్నిపారేస్తామని ప్రసంగించి వెళ్లిపోతున్నారు. గ్రౌండ్ లెవల్లో పరిస్థితిని అర్థం చేసుకునేందుకు ప్రయత్నించడం లేదు. కనీసం సమీక్షకు ఆహ్వానించిన వారి అభిప్రాయాలు తెలుసుకునేందుకు కూడా ఏ మాత్రం ప్రయత్నించడంలేదు. దీంతో ద్వితీయ శ్రేణి క్యాడర్ లో అసహనం పెరిగిపోతోంది. పరిస్థితి దిగజారిపోతూంటే.. కేటీఆర్ సమీక్షల పేరుతో పిలిచి .. ఇలా ప్రసంగాలు ఇచ్చి పంపించేస్తూండటంతో చాలా మంది ఆసక్తి కోల్పోతున్నారు.సికింద్రాబాద్, మల్కాజిగిరి, చేవెళ్ల ఎంపీ స్థానాలపై హైదరాబాద్లోని తెలంగాణ భవన్లో సమీక్షా సమావేశాలను నిర్వహించారు. అభ్యర్థులు, ఇతర సీనియర్ నేతలు హాజరయ్యారు. కానీ అసలు సమీక్ష అంటూఏమీ జరగలేదు. ఎంపీ స్థానంలో బలాబలాలేంటి..? బలహీనతలేంటి..? గతంలో జరిగిన పొరపాట్లేంటి..? వాటిని ఇప్పుడు ఎలా అధిగమించాలి..? స్థానిక నేతల మధ్య సఖ్యత ఉందా? లేదా? లేకపోతే వారిని ఎలా సమన్వయం చేయాలి..? ప్రత్యర్థులు, వారి పార్టీల స్థితిగతులేంటి..?

## బీజేపీకి అసంతృప్తుల సెగ

జయభేరి, హైదరాబాద్, మార్చి 29:

ఎన్నికల వేళ బీజేపీకి అసంతృప్తుల సెగ తగులుతోంది. పలువురు బీజేపీ అభ్యర్థులను కార్యకర్తలు వ్యతిరేకిస్తున్నారు. ముఖ్యంగా నల్గొండ, ఆదిలాబాద్, వరంగల్ అభ్యర్థులను మార్చాలని బీజేపీ క్యాడర్ పట్టుబడుతోంది. అధ్యక్షుడు కిషన్ రెడ్డికి, అధిష్టానానికి ఫిర్యాదులు చేస్తున్న నేతలు.. హైదరాబాద్ టికెట్ మాధవీలతకు ఇవ్వడాన్ని రాజాసింగ్ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఇందుకు నిరసనగా పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారు. ఇటీవల సైదిరెడ్డి, ఆరూరి రమేశ్ లను మార్చాల్సిందేనని బీజేపీ క్యాడర్ డిమాండ్ చేస్తోంది. సైదిరెడ్డి, ఆరూరి రమేశ్ లకు వ్యతిరేకంగా వరంగల్, నల్గొండ జిల్లా బీజేపీ నేతలు ఒక్కటయ్యారు. ఆదిలాబాద్ టికెట్ ను నగేశ్ కు కేటాయించడాన్ని సిట్టింగ్ ఎంపీ సోయం బాపూరావు, రమేశ్ రాథోడ్ వ్యతిరేకిస్తున్నారు. నాగర్ కర్నూల్ టికెట్ ప్రకటించిన మరుసటి రోజే.. సీఎం రేవంత్ రెడ్డిని

...మిగతాది 2 లో



## కాంగ్రెస్ గూటికి కేకే

జయభేరి, హైదారాబాద్, మార్చి 29:

లోక్సభ ఎన్నికలు సమీపిస్తున్న వేళ బీఆర్ఎస్కు వరుస షాక్లు తగులుతూనే ఉన్నాయి. ఆ పార్టీ జనరల్ సెక్రటరీ, రాజ్యసభ ఎంపీ కె.కేశవరావు బీఆర్ఎస్కు గుడ్ బై చెప్పేశారు. బీఆర్ఎస్లో కేకేకి అత్యున్నత స్థానం కల్పించారు కేసీఆర్. అలాంటి వ్యక్తి పార్టీని వీడుతారని ఎవ్వరూ ఊహించలేదు. కానీ కేకే మాత్రం కారు దిగాలని డిసైడ్ అయ్యారు. ఈనెల 22న కాంగ్రెస్ తెలంగాణ వ్యవహారాల ఇన్ఛార్జి దీపాదాస్ మున్షీ స్వయంగా కేశవరావు నివాసానికి వెళ్లారు. కేశవరావుతో పాటు

...మిగతాది 2 లో





## కాశీం రజ్వీ కంటే గొప్పోళ్లు

- కేసీఆర్ వద్ద ఫోన్ ట్యాపింగ్ చేసిన వాళ్ళు
- ఫోన్ ట్యాపింగ్ జరిగిందని కేటీఆరే ఒప్పుకున్నారన్నారు
- ట్యాపింగ్ పై కేసు ప్రూవ్ అయితే కేటీఆర్కు పదేళ్ల జైలు శిక్ష
- కేటీఆర్ వ్యాఖ్యలకు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కౌంటర్

జయభేరి, హైదరాబాద్, మార్చ్ 29:

ఫోన్ ట్యాపింగ్ పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యలకు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కౌంటర్ ఇచ్చారు. నేడు ఆయన కాసేపు మీడియాతో చిట్చాట్ చేశారు. ఫోన్ ట్యాపింగ్ జరిగిందని కేటీఆరే ఒప్పుకున్నారన్నారు. ఫోన్ ట్యాపింగ్ పై కేసు ప్రూవ్ అయితే కేటీఆర్కు పదేళ్ల జైలు శిక్ష పడుతుందన్నారు. సినిమా వాళ్ళ ఫోన్స్ కూడా ట్యాపింగ్ చేశారని తెలిసిందన్నారు. కాశీం రజ్వీ కంటే గొప్పోళ్లు కేసీఆర్ వద్ద ఫోన్ ట్యాపింగ్ చేసిన వాళ్లని కోమటి రెడ్డి అన్నారు. త్వరలో సినిమా థియేటర్ల పై రైడ్స్ జరుగుతాయని కోమటిరెడ్డి తెలిపారు. ఇష్టం వచ్చినట్లు సినిమా హాల్లో రేట్లు పెంచి వసూలు చేస్తున్నారన్నారు. తేడా వస్తే థియేటర్లను సీజ్ చేస్తామన్నారు. సినిమా ప్రమోషన్లకు, క్లాపింగ్లకు తాను రానని ఇండ్రస్టీలో ఉన్న వారికీ చెప్పానన్నారు. సినిమా వాళ్ళ ఫోన్ ట్యాపింగ్ అంశంలో తనకు ఇప్పటి వరకూ ఎలాంటి ఫిర్యాదులూ రాలేదన్నారు. తనకు ఫిర్యాదు చేస్తే అప్పుడు ఆలోచన చేస్తామని కోమటిరెడ్డి పేర్కొన్నారు.ఇక పనిలోపనిగా.. ఎమ్మెల్యే దానం నాగేందర్ విషయంపై కూడా మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి స్పందించారు. ఎమ్మెల్యేగా రాజీనామా చేయకుండా ఎంపీకి పోటీ కష్టమేనని భావిస్తున్నట్టు తెలిపారు. ఒక పార్టీలో ఎమ్మెల్యేగా గెలిచి... ఇంకో పార్టీలో ఎంపీగా పోటీ అంటే లీగల్ సమస్యలు వస్తాయని అభిప్రాయపడుతున్నట్టు పేర్కొన్నారు.

## డబ్బులు లేకనే 5 సార్లు ఓడిపోయాను



జయభేరి, చెన్నై, మార్చి 29:

తన దగ్గర డబ్బులు లేకపోవడంతోనే ఎన్నికల్లో పోటీ చేయడం లేదని కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ చేసిన వ్యాఖ్యలు సంచలనంగా మారాయి. తాజాగా తెలంగాణ మాజీ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ సైతం దాదాపు అలాంటి వ్యాఖ్యలే చేశారు. తన వద్ద డబ్బులు లేకనే పోటీచేసినా, ఎన్నికల్లో ఓడిపోయానని తమిళిసై సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం దక్షిణ చెన్నై నియోజక వర్గం నుంచి లోక్సభ ఎన్నికలకు బీజేపీ ఆమెకు టికెట్ ఇచ్చింది.చెన్నై సౌత్ నియోజక వర్గంలో తమిళిసై లోక్సభ ఎన్నికలప్రచారంలో పాల్గొన్నారు. ఇంటింటి ప్రచారం చేసిన తమిళిసై.. ఈసారైనా తనకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. ఎన్నికల్లో తాను 5 సార్లు పోటీ చేసినా, డబ్బులు లేక ఖర్చు పెట్టలేదన్నారు. డబ్బులు లేకపోవడంతోనే తాను ఎన్నికల్లో ఓడిపోతూ వచ్చానని తమిళిసై వ్యాఖ్యానించారు. ఈసారి ఎన్నికల్లో ఎలాగైనా నెగ్గి ప్రధాని మోదీకి తన సీటు గిఫ్ట్ గా ఇస్తానన్నారు. త్వరలో జరగనున్న లోక్సభ ఎన్నికల్లో బీజేపీ గెలవబోతున్న 400 సీట్లలో తన సీటు కచ్చితంగా ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు. డబ్బులు లేని కారణంగానే తాను లోక్సభ ఎన్నికల్లో పోటీ

...మిగతాది 2 లో

## ఇక మండే కాలమే...




జయభేరి, హైదరాబాద్, మార్చి 29:

దేశవ్యాప్తంగా ఎండలు మండిపోతున్నాయి. చాలా ప్రాంతాల్లో గరిష్ట ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలు దాటిపోయాయి. సాధారణంతో పోలిస్తే 2-3 డిగ్రీలు అధికంగా నమోదవుతున్నాయి. తెలంగాణతోపాటు తమిళనాడు, కర్ణాటక, కేరళ రాష్ట్రాల్లో వేడి సెగలు రేగుతున్నాయి. గత రెండు నెలలకు సంబంధించి ఈ రాష్ట్రాల్లో అత్యంత లోటు వర్షపాతం కొనసాగుతున్నట్టు వాతావరణ శాఖ గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. తీవ్ర వర్షాభావం,అధిక వేడి ఉండే ఎల్నినో పరిస్థితులు జూన్ వరకు కొనసాగే అవకాశం కనిపిస్తోందని.. అంటే వచ్చే రెండు నెలలు ఎండల మంటలు తప్పకపోవచ్చని వాతావరణ నిపుణులు చెప్తున్నారు. కొన్ని రాష్ట్రాల్లో ప్రభుత్వాలు ప్రజలు అప్రమత్తంగా ఉండాలంటూ ఇప్పటికే హెచ్చరికలు కూడా జారీ చేశాయి. దేశవ్యాప్తంగా ఈ వేసవికాలంలో భానుడి భగభగలు తప్పకపోవచ్చని వాతావరణ నిపుణులు చెప్తున్నారు. ఆసియా ఖండంలోని దేశాల్లో తీవ్ర వర్షాభావం, అధిక వేడికి కారణమయ్యే ఎల్నినో పరిస్థితులు జూన్ వరకు కొనసాగవచ్చని

...మిగతాది 2 లో

▶▶ మొదటిపేజీ తరువాయి

## రాంగ్ ట్రాక్ లో కేటీఆర్..?

ఇలా సమస్యలను గుర్తించి పరిష్కరించి క్యాడర్కు దిశా నిర్దేశం చేయాలి. కానీ కేటీఆర్ అసలు ఇదంతా పనికి రాని వ్యవహారం అనుకుంటున్నారు. అధిష్టానం వద్ద పలుకుబడి కలిగిన ఒకరిద్దరు నేతలు మాట్లాడటం, ఆ తర్వాత వర్కింగ్ ప్రెసిడెంట్తో మాట్లాడించి, వెంటనే సమావేశాన్ని ముగింపజేయటం పరిపాటిగా మారింది. కేటీఆర్ ప్రధానిపైనా, ముఖ్యమంత్రిపైనా నోరు పారేసుకోవటం, దుర్భాషలాడటం చేస్తున్నారు. అవి మీడియాలో హైలెట్ కావొచ్చు కానీ.. ఎన్నికల్లో ఎలా ఉపయోగపడతాయని క్యాడర్ అయోమయానికి గురవుతున్నారు. ఎన్నికల సభల్లో అలాంటి విమర్శలు చేసుకోవచ్చు కానీ.. సమీక్షల్లో చేయాల్సిన అవసరం ఏమిటనేది సమావేశాలకు హాజరయ్యే వారికీ అర్థం కావడం లేదు. తమను ఓడించి ప్రజలు తప్పు చేశారని.. వారు తప్పు తెలుసుకుంటారన్నట్లుగా కేటీఆర్ మాట్లాడుతున్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య రెండు కంటే తక్కువ శాతం ఓట్ల తేడా ఉందని ఆ మార్పు రావడానికి ఎంతో కాలం పట్టదని బీఆర్ఎస్ నేతలు సర్ది చెప్పుకుంటున్నారు. కేటీఆర్ పదే పదే ఈ రెండు శాతం తేడా ఓట్ల సిద్ధాంతాన్ని చెబుతున్నారు. ప్రజలు తప్పు చేశారన్నట్లుగా మాట్లాడుకున్నారు. ఎన్నికల్లో గెలుపు ఓటములు సహజం. గెలిచిన పార్టీలు ప్రజలకు ఇచ్చిన హామీలపై దృష్టి సారిస్తాయి. వాళ్లకు అవకాశం ఇచ్చిన ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడానికి కృషి చేస్తాయి. కానీ తెలంగాణలో మాత్రం భిన్నపరిస్థితులు నెలకొన్నాయి. బీఆరెస్ ఇప్పటికీ ఓటమిని జీర్ణించుకోలేకపోతున్నది. ప్రజలకు తాము ఎంతో చేసినా మమ్మల్ని ఆదరించలేదని వాపోతున్నది. వాస్తవాలను విస్మరిస్తే అవి మరో రూపంలో ముందుకు వస్తాయన్న వాస్తవాన్ని గత పాలకులు ఇప్పటికీ అంగీకరించడం లేదన్న వాదన వినిపిస్తోంది. తెలంగాణలో కనీ వినీ ఎరుగని అభివృద్ధి చేశామని అయినా ప్రజలు ఓడగొట్టారని .. వాళ్లకు మంచి చేయకుండా యూట్యూబ్ చానళ్లు పెట్టుకున్నా గెలిచేసేవారమని కేటీఆర్ నిట్టూర్పులు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. కేటీఆర్ తీరు చూస్తుంటే... ఆయన ప్రజా తీర్పును జీర్ణించుకోలేకపోతున్నారని సులువుగానే అర్థమవుతుంది. రాజకీయాల్లో అభివృద్ధి అనే ప్రాతిపదికన ఎన్నికలు జరిగితే చరిత్రలో కొంత మంది నేతలకు ఓటమి అనేదే ఉండకూడదు. అయినా వారెవరూ తాము అభివృద్ధి చేయకుండా కుల రాజకీయాల్ని చేసి ఉంటే గెలిచి ఉండేవాళ్లమని అనుకోలేదు. మరోసారి కష్టపడి ప్రజల మనసుల్ని గెలుచుకనే ప్రయత్నం చేస్తున్నారు. ఎందుకు అంటే అది రాజకీయం. ప్రజాస్వామ్య రాజకీయాలు అంటే అంతే. ప్రజలు ఎందుకు ఎన్నుకుంటారు.. ఎందుకు తిరస్కరిస్తారో అంచనా వేయలేం. అయితే తెలంగాణలో ప్రజలు కేటీఆర్, కేసీఆర్ లను వద్దనుకోవడానికి .. అభివృద్ధి కారణం కాదు. ఈ విషయంలో ప్రజలు బీఆర్ఎస్ కు మేలైన మార్కులు వేస్తారు. అయినా అధికారంలో ఉండకూడదని కోరుకున్నారు. దానికి కారణం ఖచ్చితంగా యూట్యూబ్ చానళ్లు పెట్టులేకపోవడం కాదు. ఎందుకంటే.. కాంగ్రెస్ కు పది శాతం మీడియా.. ఆన్ లైన్ మీడియా సపోర్ట్ ఉంటే.. మిగతా 90 శాతం బీఆర్ఎస్కే ఉంది. లోక్సభ ఎన్నికలు బీఆర్ఎస్ కు అత్యంత కీలకం. ఫలితాలు తేడా వస్తే పార్టీ ఉనికిపైనే ప్రభావం చూపుతుంది. ఎన్నికల ఫలితాలను విశ్లేషించుకున్న తరవాత లోపాలు సవరించుకుని ప్రయత్నిస్తే కోలుకునే అవకాశం ఉంటుంది. అలా కాకుండా.. ప్రజలే తప్పు చేశారని అనుకుని.. వారు పశ్చాత్తాప పడతారని భావిస్తూ ఆత్మవంచన చేసుకుంటే.. ఇంకా ఇంకా నష్టపోతామని పలువురు నేతలు అంతర్గత సంభాషణల్లో సెటైర్లు వేస్తున్నారు. ఎలాంటి ఫలితమైన బీఆర్ఎస్ నాయకత్వం తీసుకునే చర్యలను బట్టే ఉంటుందనుకోవచ్చు.

## ఏఐ అనేది ఓ మ్యాజిక్ టూల్

దుర్వినియోగం చేసే ప్రమాదముందని ఆందోళన వ్యక్తం చేశారు. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ టెక్నాలజీని సరిగ్గా వాడితే అంతకు మిచ్చిన మ్యాజిక్ టూల్ ఏమీ ఉండదని అన్నారు. ఏఐ తో జనరేట్ చేసిన కంటెంట్కి కచ్చితంగా వాటర్మార్క్ వేయాలని, తద్వారా డీప్ఫేక్ సమస్య నుంచి బయటపడేందుకు అవకాశముంటుందని సూచించారు. "ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ లాంటి మంచి టెక్నాలజీని సరైన శిక్షణ ఇవ్వకుండానే చేతుల్లో పెడితే కచ్చితంగా దుర్వినియోగం అవుతుంది. ఏఐతో జనరేట్ చేసిన కంటెంట్పై కచ్చితంగా వాటర్ మార్క్ వేయాలి. అలా అయితేనే దాన్ని మిస్యూజ్ చేయకుండా అడ్డుకోగలం. భారత్ లాంటి ప్రజాస్వామ్య దేశంలో ఎవరైనా డీప్ఫేక్ టెక్నాలజీని వాడేందుకు వెసులుబాటు ఉంది. అసలు ఈ డీప్ఫేక్ కంటెంట్ని గుర్తించడమే సవాల్గా ఉంది. కచ్చితంగా ఈ టెక్నాలజీపై పూర్తిస్థాయిలో దృష్టి పెట్టాలి"ఇటీవల కొంత మంది ప్రముఖుల వీడియోలు డీప్ఫేక్ టెక్నాలజీతో క్రియేట్ చేసి సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు కొందరు. ఇవి అప్పట్లో సంచలనం సృష్టించాయి. ఆ వీడియో ఫేక్ అని గుర్తించడానికి కూడా వీల్లేనంత కచ్చితంగా ఉంటోంది. ఈ క్రమంలోనే ప్రధాని మోదీ ఈ టెక్నాలజీ గురించి ప్రస్తావించడం కీలకంగా మారింది. ChatGPT లాంటి ఏఐ టూల్స్ని ప్రొడక్టివిటీ పెంచేందుకు మాత్రమే వినియోగించాలని సూచించారు ప్రధాని. కానీ కొంత మంది వీటిని వేరే విధంగా వాడుకుంటూ తప్పుడు మార్గంలోకి వెళ్తున్నారని అసహనం వ్యక్తం చేశారు. అటు బిల్ గేట్స్ కూడా ఏఐ టెక్నాలజీపై ఆందోళన వ్యక్తం చేశారు. మనం ఊహించని పనులనూ పూర్తి చేస్తున్న ఈ సాంకేతికత...కొన్ని విషయాల్లో మాత్రం విఫలమవుతోందని అన్నారు. ఎన్నో సవాళ్లను దాటాల్సిన అవసరముందని అభిప్రాయపడ్డారు.

## ఇక మండే కాలమే...

పేర్కొంటున్నారు. భారత వాతావరణ శాఖ కూడా దీనిపై ఇప్పటికే ప్రకటన జారీ చేసింది. ఈసారి సాధారణం కంటే అధికంగా వడగాడ్పులు వీయవచ్చని కూడా అంచనా వేసింది. పరిస్థితులు కూడా ఇందుకు అనుగుణంగానే కనిపిస్తున్నాయి. ప్రస్తుతం (మార్చి చివరివారంలో) ఉండాల్సిన సాధారణ ఉష్ణోగ్రతల కంటే రెండు, మూడు డిగ్రీలు అధికంగా నమోదవుతున్నాయి. దేశవ్యాప్తంగా చాలా ప్రాంతాల్లో 40 డిగ్రీలకుపైగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నట్టు వాతావరణ శాఖ గణాంకాలు చెప్తున్నాయి. ముఖ్యంగా దక్షిణ, పశ్చిమ భారత రాష్ట్రాలు తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక, కేరళ, మహారాష్ట్ర, గుజరాత్, రాజస్థాన్లలో ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. తీవ్రమవుతున్న ఎండల విషయంలో అప్రమత్తంగా ఉండాలని కర్ణాటక రాష్ట్రప్రభుత్వం ఇప్పటికే ప్రజలకు హెచ్చరికలు, మార్గదర్శకాలు జారీ చేసింది. తమిళనాడు, కేరళ ప్రభుత్వాలు కూడా ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించాయి. ఉత్తర భారతంలోనూ పలు ప్రాంతాల్లో ఎండలు మండుతున్నాయి. దేశ రాజధాని ఢిల్లీలో సాధారణం కంటే మూడు డిగ్రీలు అధికంగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. అధిక ఉష్ణోగ్రతలతో వాతావరణంలో తేమ శాతం పెరిగిపోతుండటంతో ప్రజలు ఉక్కపోతతో అల్లాడుతున్నారు. దీనికితోడు పలు ప్రాంతాల్లో వేడిగాలులు వీస్తుండటం మరింత సమస్యగా మారిందని నిపుణులు చెప్తున్నారు. అత్యవసరమైతే తప్ప మధ్యాహ్న సమయంలో బయట తిరగకూడదని, ఆరు బయట అధిక శారీరక శ్రమతో కూడిన పనులు చేయకూడదని వైద్యులు సూచిస్తున్నారు. వీలైనంత మేర నీటిని తాగుతూ ఉండాలని, శరీరం చల్లగా ఉండేలా చూసుకోవాలని వివరిస్తున్నారు. జిమ్ము, బయటా వ్యాయామాలు చేసేవారు కూడా జాగ్రత్తగా ఉండాలని.. డీహైడ్రేషన్, ఇతర పరిస్థితుల వల్ల ఆరోగ్యం ఒక్కసారిగా దెబ్బతినవచ్చని హెచ్చరిస్తున్నారు. భారత వాతావరణ శాఖ గణాంకాల ప్రకారం.. ఫిబ్రవరి, మార్చి నెలలకు సంబంధించి తెలంగాణతోపాటు తమిళనాడు, కర్ణాటక, కేరళ రాష్ట్రాలలో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి. ఆంధ్రప్రదేశ్, రాజస్థాన్, మహారాష్ట్ర, పంజాబ్లతోపాటు ఈశాన్య రాష్ట్రాల్లో వర్షాభావ పరిస్థితులు ఉన్నాయి. మిగతా ప్రాంతాల్లో కాస్త లోటు నుంచి సాధారణ వర్షపాతం నమోదైనట్టు గణాంకాలు చెప్తున్నాయి. రాష్ట్రంలోనూ ఉష్ణోగ్రతలు పెరిగిపోయాయి. చాలా ప్రాంతాల్లో సాధారణం కంటే 2 డిగ్రీలు అధికంగా గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. వాతావరణంలో తేమశాతం పెరగడంతో ఉక్కపోత కూడా తీవ్రంగా ఉంది. కనిష్ట ఉష్ణోగ్రతలు కూడా సాధారణం కంటే ఎక్కువగా నమోదవుతుండటంతో.. రాత్రిపూట కూడా వేడిగా ఉంటున్న పరిస్థితి ఉందని వాతావరణశాఖ అధికారులు తెలిపారు. ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, ఖమ్మం, కరీంనగర్ జిల్లాల్లో ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉన్నట్టు వెల్లడించారు. రాష్ట్రంలోని 33 జిల్లాలకుగాను 20 జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలు దాటినట్టు రాష్ట్ర ప్రణాళిక -అభివృద్ధిశాఖ పేర్కొంది. ఈ మేరకు ఉష్ణోగ్రతల అంచనాలను విడుదల చేసింది. ఉత్తర, తూర్పు తెలంగాణ జిల్లాల్లో సాధారణం కంటే అధికంగా ఉష్ణోగ్రతలు నమోదవుతాయని అంచనా వేసింది. ఆయా ప్రాంతాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. గతేడాది కంటే వేగంగా ఈసారి ఉష్ణోగ్రతలు అధికంగా నమోదవుతున్నాయి. వాతావరణంలో నెలకొంటున్న మార్పుల వల్లే ఈ పరిస్థితి కనిపిస్తోంది. అయితే ప్రస్తుత పరిస్థితులను బట్టి చూస్తే వచ్చే వారం రోజుల పాటు ఎండ వేడి ఎక్కువగా ఉన్నా వడగాడ్పులు వీచే అవకాశం లేదు. ఏప్రిల్లో గరిష్ట ఉష్ణోగ్రతలు మరింత ఎక్కువగా ఉంటాయని అంచనా. ఏప్రిల్, మే నెలలకు సంబంధించిన ఉష్ణోగ్రతల అంచనాలను ఏప్రిల్ 1న విడుదల చేస్తాం. గరిష్ట ఉష్ణోగ్రతలు వరుసగా మూడు రోజులపాటు సాధారణం కంటే 2, 3 డిగ్రీలు అధికంగా నమోదై, మరింత పెరిగే అవకాశం ఉన్నప్పుడు అలర్ట్ను జారీ చేస్తాం. ఏప్రిల్ నుంచి వేసవి ముగిసేవరకు ఉష్ణోగ్రతల అంచనాలు, జాగ్రత్తలపై రోజువారీగా బులిటెన్ విడుదల చేస్తాం.

తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో జంపు జిలానిలా పర్వం చూస్తుంటే అవకాశం కోసం ఎంతకైనా సిగ్గు లేకుండా బుద్ధి లేకుండా పార్టీలు మారి కండువాలు వేసుకునే నాయకులను చూస్తే ఒళ్ళు మండిపోయి సిగ్గులేని రాజకీయాలు బుద్ధిలేని పాలకులు అని అనాల్సి వస్తుంది. తాజాగా రాష్ట్ర రాజకీయాల్లో ఎన్ని రోజులు కేసీఆర్ పాలనలో కీలక పదవులు అనుభవించిన ఆ వయసు మళ్ళీనా మెదడుకుళ్ళిన పక్షులే మళ్ళీ నవ యవ్వనంతో కొత్త రెక్కలు తొడుక్కుందామని అధికార పార్టీలోకి మారుతున్నారు అంటే ఏమనాలి!? ఇలాంటి రాజకీయాలపై 'జయభేరి' అందిస్తున్న కౌంటర్ విత్ కడారి శ్రీనివాస్ సమగ్ర రాజకీయ విశ్లేషణ.....

# సిగ్గులేని రాజకీయాలు బుద్ధి లేని పాలకులు..!?



✍ జయభేరి, హైదరాబాద్ :

తెలంగాణ రాష్ట్రంలో తాజాగా కాంగ్రెస్ పార్టీలోకి కడియం శ్రీహరి కేకే ఆయన కూతురు ఇలా అగ్ర నేతలందరూ తెరాస పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీకి వలసలు వస్తున్నారు. ఏమన్నా అంటే ప్రజాస్వామ్యంలో రాజకీయ నేతలకు ఇది మామూలే అన్నట్టుగా వ్యవహరిస్తున్నారు. సిగ్గు లేదారా నీకు అంటే సిగ్గు ఎందుకు చిన్నప్పుడే పోయింది. నలుగురు నవ్విపోయిన నాకేటి సిగ్గు అన్న రీతిన రాజకీయ నేతలు వ్యభిచార రాజకీయ నేతలుగా మారుతున్నారు. ఈ తతంగం అంతా చూస్తుంటే తెలంగాణ రాష్ట్రంలోని ప్రజలకు మింగుడు పడడం లేదు. ఎందుకంటే గత ప్రభుత్వంలో కేసీఆర్ పంచిన చేరి అధికారాన్ని అప్పనంగా అనుభవించి కాంగ్రెస్ పార్టీని కూకటి వేళ్ళతో భూస్థాపితం చేయాలనుకున్న ఆ నాయకులే నేడు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అవకాశవాదుల పెడ సిగ్గు లేకుండా కండువాలు మారుస్తున్నారంటే తెలంగాణ రాష్ట్రంలో రాజకీయాలు ఎంత మలిన పడి వ్యభిచారంగా మారాయో మనం అర్థం చేసుకోవచ్చు...

**నిగ్గదీసి అడుగు ఈ సిగ్గులేని సమాజాన్ని అగ్గితోటి కడుగు ఈ జీవచ్ఛవాల్ని అన్న దివంగత సీతారామశాస్త్రి అక్షరాన్ని నిజం చేస్తున్న నేటి ఈ సమాజాన్ని అగ్గితోని కడిగిన బుద్ధి రాధేమో అనిపిస్తుంది. ఒకవైపు బహిర్గతంగానే అధికార పార్టీలో కేసీఆర్ పంచన చేరి నాడు కాంగ్రెస్ పార్టీని ఎడాపెడా తిట్టిన నాయకులే ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే కండువాలు మారుస్తున్నారంటే ఇంతకంటే నీచమైన బతుకు ఇంకొకటి ఉంటుందా!? ఏమైనా అంటే అభివృద్ధి సంక్షేమం కోసం అధికారం పార్టీలోకి రావాలి అధికారం ఉన్న పార్టీలోకి వస్తే పనులు సంక్షేమం ప్రజలకు అందుబాటులో ఉంటాయని నక్క వినయాలు ప్రదర్శిస్తున్న నేతలకు వాతలు ఈ సమాజం పెట్టలేకపోవడం గమనార్హం!**

ఒకవైపు నేతలు జంపు జిలానిలు ఇలా కండువాలు పార్టీలు మారుస్తుంటే జనానికి మాత్రం సమాజానికి మాత్రం ఇవేమీ పట్టుండవు ..వంద నోట్ ఇచ్చాడా? కోటర్ మందు ఇచ్చాడా? బిర్యాని పెట్టాడా ?ఓటేద్దామా...! నా కులపోడా? నా పక్కోడ మావోడ కాదా? అనే స్వార్ధ పూరిత సమాజం ఆలోచనలు ఉన్నంతకాలం ఇలాంటి సిగ్గులేని నేతలు బుద్ధిలేని రాజకీయాలు చేస్తూనే ఉంటారు... తాజాగా టిఆర్ఎస్ పార్టీలో కీలకమైన పదవులు అనుభవించిన కాక ఆయన కుమార్తె మేయర్గా పనిచేసిన అనుభవం అధికార దాహం సరిపోలేదు అన్నట్టు తండ్రి బిడ్డ ఇద్దరు కాంగ్రెస్ పార్టీలోకి రావడం దేనికి సంకేతం!? ఇంకోవైపు కడియం శ్రీహరి రాజకీయాల్లోకి వచ్చిన దగ్గర్నుంచి టిడిపి పార్టీని నమ్ముకుని టిడిపి పార్టీ అయిపోయిన తర్వాత టిఆర్ఎస్ పార్టీలోకి వచ్చి కేసీఆర్ పంచన చేరి నేడు కాంగ్రెస్ పార్టీకి కండువా కప్పుకుంటున్నాడు అంటే ఇంతకంటే దౌర్భాగ్యం మరొకటి ఉంటుందా. గతంలో బీఆర్ఎస్ నుంచి వలస వచ్చిన నేతలందరూ కీలక పదవులు ఎమ్మెల్యేలు గా పదవిని అనుభవించి అప్పనంగా ఆస్తులు వెనకేసుకున్నవారే!? కాదంటారా? ఒక్కరన్న ఆత్మ పరిశీలన చేసుకోండి? వ్యభిచారం కంటే హీనంగా ఉంటున్న ఇలాంటి తెలంగాణ రాష్ట్ర రాజకీయాన్ని భ్రష్టు పట్టించింది ఎవరు? ప్రతిపక్షమే లేకుండా 15లు రాజ్యాధికారం చేపట్టిన కేసీఆర్ కాదా? తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్రం సాధించుకున్న తొలినాళ్లలో ఆంధ్ర అహంకార పూరిత పాలకుల పీడ వదిలింది అని అనుకున్న తెలంగాణ ప్రజలకు మరొక దొర వచ్చి మళ్లీ ఇలాంటి అసాంఘిక అసంఘటిత వ్యభిచార రాజకీయాలకు పునాదివేసింది ఈ నేతలే కాదా? ఒకసారి తెలంగాణ ప్రజలే ఆలోచించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. తెలంగాణ ప్రజలు మౌనం వహిస్తూ ఉంటే బానిసత్వం ఇంకా అనుభవించక తప్పదు మరి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే బాగుపడతాం అనుకున్న ప్రజలకు బాగుపడ్డారో లేదో తెలియదు కానీ రాజకీయ నేతలుగా ఎదిగిన వాళ్ళు మస్తు మస్తుగా ధనాన్ని ఆస్తులను ఫామ్ హౌస్ లను బాగానే కూడగట్టుకున్నారు... ఒక్కో ఎమ్మెల్యే మెడలు తిరగకుండా బలిసి బ్యాంకు బాలన్సులు పెంచుకొని ఆస్తులు భూములు కూడగట్టుకొని మళ్లీ అధికారం ఏ పార్టీలో ఉంటే ఆ పార్టీలో మళ్లీ అధికారం చేసికిచ్చుకోవడానికి వచ్చి అధికారం పొందుకొని ఆస్తులను అప్పనంగా సంపాదించిన అవినీతి సొమ్మును కాపాడుకోవడం లేదా!? చివరిగా ఒక్క మాట చెప్పి ముగిస్తాను. సమాజంలో ఓటర్లుగా ఉన్న జనం మరణం వరకు ఇలాంటి సిగ్గులేని రాజకీయ నేతలను పెంచి పోషిస్తున్న బాధ్యత మనమే తీసుకోవాల్సి వస్తుంది. రాజకీయమంటే ర** అన్న వరవడిలో మునిగిపోయి నిజంగానే ర** రాజకీయానికి తెరలేపుతుంది ఇలాంటి రాజకీయ నేతలే... నేతలు మారకపోతే వాళ్ల తలరాతలు మార్చేది మనమే.... ఓటు అనే ఆయుధం ద్వారా నిజమైన ప్రజాస్వామ్యాన్ని స్థాపించే బాధ్యత కూడా మనదే. ఎలాగూ రాజకీయ నాయకులకు ప్రజా పాలకులకు సిగ్గు ఎగ్గు లేకున్నా కనీసం ఓట్లు వేసి గెలిపించిన బాధ్యత తీసుకున్న ప్రజలు ఓటర్లు మార్పు చెంది విజ్ఞత కలిగి రాబోయే ప్రతి ఎన్నికల్లో మంచి నిర్ణయాన్ని తీసుకొని ఓటు హక్కును వినియోగించుకుందాం....



✍ కడారి శ్రీనివాస్
కాలమిస్ట్, సీనియర్ జర్నలిస్ట్, కవి, రచయిత
గాయకులు, సామాజిక ఉద్యమకారులు

## కాంగ్రెస్ గూటికి కేకే

ఆయన కూతురు, మేయర్ విజయలక్ష్మిని కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. దీపాదాస్ మున్షీ ఆహ్వానంతో.. తండ్రి, కూతురు ఇద్దరూ బీఆర్ఎస్ను వీడాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. ఇదే విషయాన్ని ఎర్రవెల్లిలోని ఫామ్హౌస్కు వెళ్లి కేసీఆర్కు కేశవరావు స్వయంగా వివరించారు. కేశవరావు పార్టీ మార్పు ప్రతిపాదనపై కేసీఆర్ సీరియస్ అయినట్టు తెలుస్తోంది. పదేళ్లు అధికారం అనుభవించి ఇప్పుడు పార్టీ మారితే ప్రజలు ఏమంటారో ఆలోచించారా అని ప్రశ్నించారట. అయినా బీఆర్ఎస్ ఏం తక్కువ చేసిందని కఠిన నిర్ణయం తీసుకుంటున్నారో చెప్పాలని నిలదీసినట్టు సమాచారం. దేనికి సమాధానం ఇవ్వని కేకే.. చివరగా కాంగ్రెస్లోనే చనిపోతానని చెప్పి అక్కడినుంచి వెళ్లిపోయినట్టు తెలుస్తోంది. ఎంపీ కే కేశవరావు కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు నిర్ణయించుకున్నారు. ఈ మేరకు కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్ దీపాదాస్ మున్షితో సమావేశం అయ్యారు. ఆయనతో పాటు ఆయన కుమార్తె మేయర్ విజయలక్ష్మి కూడా కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు ముహూర్తం ఫిక్స్ చేసుకున్నారు. ఈ క్రమంలో ఆయన యూట్యూబ్ మీడియాలకు ఇంటర్వ్యూలు ఇస్తూ బీఆర్ఎస్ కు వ్యతిరేకంగా కామెంట్లు చేస్తున్నారు. బీఆర్ఎస్ కుటుంబ పార్టీ అని చెబుతున్నారు. గురువారం ఆయన తాను పార్టీ మారుతున్నట్లుగా కేసీఆర్కు చెప్పేందుకు ఫామ్ హౌస్కు వెళ్లారు. తనకు ఉన్న ఇబ్బందులు చెప్పి పార్టీ మారుతున్నానని కేసీఆర్ కు చెప్పేందుకు ప్రయత్నిస్తున్న సమయంలో పార్టీ అధినేత అసహనానికి గురైనట్లుగా తెలుస్తోంది. పదేళ్ల పాటు పార్టీలో పెద్ద పీట వేసి పదవులు ఇస్తే.. కష్టకాలంలో వదిలేసి వెళ్లిపోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తనకు ఉన్న ఇబ్బందులను ఆయన చెప్పబోగా.. సాకులు చెప్పవద్దని మండిపడినట్లుగా తెలుస్తోంది. దీంతో ఆయన సమావేశం మధ్యలోనే వెళ్లిపోయినట్లుగా చెబుతున్నారు. ఇప్పటికే ఆయన కాంగ్రెస్ తనకు తక్కువ చేయలేదని, ఆది నుంచి మర్యాదలు చేసిందని ఎంపి కెకె తెలిపారు. తెలంగాణ కోసం అప్పుడు పార్టీ మారానని వివరణ ఇచ్చారు. ప్రత్యేక రాష్ట్రం కావాలనుకున్నామని, నెరవేరిందని, సొంత పార్టీ వైపు చూస్తే తప్పేంటని వాదిస్తున్నారు. కుమార్తె పదవి కోసం ఆయన పార్టీ మారుతున్నట్లుగా ప్రచారం జరుగుతోంది. ప్రస్తుతం కేశవరావు రాజ్యసభ సభ్యుడిగా ఉన్నారు. ఆయన పదవి కాలం2026 వరకూ ఉంది. పార్టీ మారినందున తనపై అనర్హతా వేటు వేయకుండా.. కేసీఆర్ తో సత్సంబంధాలు పెట్టుకునేందుకు ఆయనకు వెళ్లినట్లుగా భావిస్తున్నారు. కానీ పరిస్థితి రివర్స్ అవడంతో సైలెంట్ గా వచ్చేశారని బీఆర్ఎస్ వర్గాలంటున్నాయి. కేసీఆర్ స్వతహాగా కాంగ్రెస్ నేత. ఆయన పలుమార్లు పీసీసీ చీఫ్ గా పని చేశారు. ప్రత్యక్ష ఎన్నికల్లో ఒక్క సారే గెలిచారు. తర్వాత ఎప్పుడూ ఎన్నికల్లో పోటీ చేయాలన్న ప్రయత్నం కూడా చేయలేదు. కానీ ఆయనకు పదవులు మాత్రం వస్తూనే ఉన్నాయి. తెలంగాణ ఉద్యమం తర్వాత ... తెలంగాణ ఏర్పాటు తర్వాత పరిస్థితి మారిపోవడం.. కాంగ్రెస్ బలహీనపడటంతో ఆయన బీఆర్ఎస్ లో చేరారు. ఆయనకు మంచి పదవి ఇచ్చి.. కేసీఆర్ ప్రాధాన్యం ఇచ్చారు. ఇప్పుడు బీఆర్ఎస్ అధికారం పోగానే ఆయన పార్టీ మారిపోతున్నారు. కేశవరావు రాజకీయ జీవితం కాంగ్రెస్ పార్టీ నుంచే మొదలైంది. ఉమ్మడి రాష్ట్రంలో పీసీసీ అధ్యక్షుడిగా పని చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కేసీఆర్.. కేకేను స్వయంగా పార్టీలోకి ఆహ్వానించారు. గులాబీ కండువా కప్పుకున్న అనంతరం రాజకీయ వ్యవహారాల్లో కేకేతో కలిసి కేసీఆర్ కీలక నిర్ణయాలు తీసుకున్నారు. 2018లో ప్రభుత్వం రద్దు.. అభ్యర్థుల ఎంపిక లాంటి వాటితోపాటు ప్రభుత్వ వ్యవహారాల్లో కేసీఆర్కు సలహాదారుగా కేకే వ్యవహరించారు. రాజ్యసభ సభ్యుడిగా ఎంపిక చేశారు. ఆయనకు పార్టీలో అత్యున్నత పదవి కట్టబెట్టారు. కేకే కూతురు విజయలక్ష్మికి హైదరాబాద్ మేయర్ పదవి ఇచ్చారు. అయినప్పటికీ మారిన రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో కేకే పార్టీ మారేందుకు సిద్ధమయ్యారు. కారు దిగాలని తండ్రీకూతురు నిర్ణయం తీసుకున్నప్పటికీ.. కేకే తనయుడు విప్లవ్ మాత్రం పార్టీ మారేదేలే అని స్పష్టం చేశారు. తాను బీఆర్ఎస్లోనే కొనసాగుతానని.. కేసీఆర్ నాయకత్వంలోనే పనిచేస్తానని ప్రకటించారు. ఫైనల్గా కేకే నిర్ణయం బీఆర్ఎస్ వర్గాలను ఆగ్రహావేశాలకు గురిచేస్తోంది. ఇన్నాళ్లు పదవులు అనుభవించి.. అధికారం కోల్పోగానే పార్టీని వీడటం ఏమాత్రం నైతికత అనిపించుకోదని మండిపడుతున్నాయి.

## బీజేపీకి అసంతృప్తుల...

బంగారు శృతి కలిశారు. అభ్యర్థులను మార్చకుంటే ఎన్నికల్లో సహకరించేది లేదని పార్టీ కేడర్ తెగేసి చెబుతోంది. బీజేపీలో ఎంపీ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించి 15 రోజులు అవుతున్నా.. ఇంకా అసంతృప్తుల సెగ మాత్రం తగ్గడం లేదు. రోజురోజుకి అది తీవ్రం అవుతున్న పరిస్థితి. బీజేపీలో కొత్తగా వచ్చిన వారికి ప్రాధాన్యత ఇచ్చి వారికే టికెట్లు ఇచ్చారనే ఆరోపణలు చేస్తున్నారు. బీజేపీలో ఎప్పటి నుంచో కార్యకర్తలు, టికెట్ ఆశించి భంగపడ్డ నేతలు హైకమాండ్ పై అసంతృప్తిగా ఉన్నారు. కొత్తగా పార్టీలోకి వచ్చి టికెట్లు దక్కించుకున్న వారికి సహకరించేది లేదని కేడర్ తెగేసి చెబుతోంది. ఈ క్రమంలో ప్రచారంలోకి వెళ్లేందుకు అభ్యర్థులకు కొంత ఇబ్బందులు ఎదురవుతున్నాయి. నల్గొండ, వరంగల్, ఆదిలాబాద్ స్థానాల్లో అసంతృప్తుల సెగ ఎక్కువగా ఉంది. వరంగల్ టికెట్ ను ఆరూరి రమేశ్ కు ఇవ్వడాన్ని బీజేపీ కేడర్ జీర్ణించుకోలేకపోతోంది. ముందు నుంచి జెండా మోసిన నేతలకు టికెట్లు ఇవ్వకుండా కొత్తగా వచ్చిన వారికి ఇవ్వడాన్ని వారు వ్యతిరేకిస్తున్నారు. గతంలో బండి సంజయ్ ప్రజా సంగ్రామ యాత్రలో మాపై దాడులు చేయించిన వ్యక్తికి టికెట్ ఎలా ఇస్తారు? ఆయన గెలుపు కోసం మేము ఎలా పని చేయాలి? అని రాష్ట్ర నాయకత్వాన్ని ప్రశ్నిస్తున్నారు. ఇక నల్గొండలో సైదిరెడ్డికి టికెట్ ఇవ్వడాన్ని కేడర్ తప్పుపడుతోంది. గతంలో మాపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు పెట్టించిన వ్యక్తికి ఎలా సహకరించాలి అని క్వశ్చన్ చేస్తున్నారు. ఆదిలాబాద్ లో సైతం ఈ తరహా నిరసనలే వ్యక్తమవుతున్నాయి. అక్కడ సిట్టింగ్ ఎంపీని కాదని నగేశ్ కు సీటు ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తున్నారు.

## డబ్బులు లేకనే 5 సార్లు..



చేయడం లేదన్న నిర్మలా సీతారామన్ వ్యాఖ్యలను బీజేపీ నాయకురాలు తమిళి సై సమర్థించారు. తమిళిసై 2014 నుంచి 2019 సెప్టెంబర్ వరకు తమిళినాడు బీజేపీ అధ్యక్షురాలిగా బాధ్యతలు నిర్వర్తించారు. ఆపై 2019 సెప్టెంబర్ నుంచి మార్చి 2024 వరకు తెలంగాణ గవర్నర్ గా సేవలు అందించారు. అయితే మరోసారి లోక్సభ ఎన్నికల బరిలో నిలిచేందుకు బీజేపీ ఆమెకు ఛాన్స్ ఇచ్చింది. దాంతో తెలంగాణ గవర్నర్ పదవికి, పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ పదవులకు తమిళి సై ఇటీవల రాజీనామా చేశారు. ఇటీవల తిరిగి బీజేపీలో చేరిన తమిళిసైకి అభ్యర్థుల మూడో జాబితా లో అవకాశం లభించింది. తమిళిసై ఎన్నికలకు నామినేషన్ కోసం రెడీ చేసి అఫిడవిట్ లో ఆమె ఆస్తుల వివరాలు హాట్ టాపిక్ అయ్యాయి. అంతలోనే తన వద్ద డబ్బులు లేకనే ఎన్నికల్లో ఓడిపోతున్నానని ప్రచారంలో భాగంగా తమిళిసై స్వయంగా చెప్పడం రాజకీయంగా దుమారం రేపుతున్నాయి. గెలిచేవారంతా డబ్బులు ఉన్నందునే ఎన్నికల్లో గెలుస్తున్నారా అనే భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

**అఫిడవిట్లో తమిళిసై ఆస్తుల వివరాలు..**

తమిళిసై అఫిడవిట్ లెక్కల ప్రకారం ఆమె మీద ఉన్న మొత్తం ఆస్తులు రూ. 2.17 కోట్లు ఉన్నాయి. ప్రస్తుతం బ్యాంక్ అకౌంట్లో రూ. 50 వేల నగదు ఉంది. తమిళిసైకి రూ.1.57 కోట్ల విలువ చేసే చరాస్తులు ఉన్నాయి. కానీ ఆమె పేరిట ఒక్క కారు లేదని అఫిడవిట్లో పేర్కొన్నారు. ఆమె కుమార్తె పేరు మీద 4 కార్లు ఉన్నాయి. తమిళిసై భర్త పేరిట రూ. 3.92 కోట్ల విలువైన చరాస్తులు ఉన్నాయని పేర్కొన్నారు.

# అస్తిత్వానికి.. అభివృద్ధికి ఆటంకంగా మారిన వారిని గద్దె దించే సమయం ఆసన్నమైంది

జయభేరి, కామారెడ్డి జిల్లా బ్యూరో :

నిజామాబాద్,జహీరాబాద్ పార్లమెంట్ అభ్యర్థులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏఐసిసి ఇన్చార్జ్ దీపా దాస్ మనిషి ని కలిసి జహీరాబాద్, నిజామాబాద్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థులు జీవన్ రెడ్డి, సురేష్ షెట్కర్ ముఖ్య నాయకులు ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్,వెం.నరేందర్ రెడ్డి, ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ తదితర ముఖ్య నాయకులు గెలుపే లక్ష్యంగా సమాలోచనలు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నిజామాబాద్, జహీరాబాద్ అస్తిత్వానికి.. అభివృద్ధికి ఆటంకంగా మారిన ధర్మపురి అరవింద్, బీబీ పాటిల్ ను గద్దె దించే సమయం ఆసన్నమైంది.లోక్ సభలో నిజామాబాద్, జహీరాబాద్ వాణి గట్టిగా వినిపించాలన్నా. అభివృద్ధి గట్టిగా జరగాలన్నా, పేద ప్రజల అభివృద్ధికై అనుక్షణం తపించే జీవన్ రెడ్డి, సురేష్ కుమార్ షెట్కార్ ని మన నిజామాబాద్ జహీరాబాద్ నుండి ఎంపీలు గా అఖండ మెజారిటీతో గెలిపించాలి న్యాయం మీకు హక్కుగా లభించేంత దాకా మా ఈ పోరాటం ఆగదు.మీకోసం మేము చేసే పోరాటానికి మద్దతునివ్వండి. అందరికి న్యాయం జరిగేలా.. అందరి జీవితాలలో కాంతులు నిండేలా... ఆరు గ్యారంటీలు.. ఐదు న్యాయాలతో మీ.. మీ ముందుకు వస్తున్న మా నిజామాబాద్ అభ్యర్థి జీవన్ రెడ్డి ని జహీరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి సురేష్ షెట్కార్ ని మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించండి.





## రక్తదానం చేసిన టీజేయు ఉమ్మడి నిజామాబాద్ జిల్లాల జిల్లా అధ్యక్షుడు మహేష్ గౌడ్

జయభేరి, కామారెడ్డి జిల్లా బ్యూరో, మార్చ్ 28 :

కామారెడ్డి పట్టణంలోని సరంపల్లి తెలంగాణ గిరిజన సంక్షేమ డిగ్రీ బాలుర కళాశాలలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో ఉమ్మడి నిజామాబాద్ జిల్లాల తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ అధ్యక్షుడు మహేష్ గౌడ్ రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని దానాలో కెల్లా రక్తదానం గొప్పదన్నారు.ప్రతి ఒక్కరు రక్తదానం చేస్తూ సామాజిక సేవలో ముందుండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రక్తదాత బాలు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మండల రామలక్ష్మి, మోసర్ల శ్రీకాంత్ రెడ్డి, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు..



జయభేరి, కామారెడ్డి జిల్లా బ్యూరో, మార్చి 29 :

కామారెడ్డి జిల్లాలోని మాచారెడ్డి మండలం చుక్కాపూర్ గ్రామ టిఆర్ఎస్ శాఖ యువజన విభాగం అధ్యక్షుడు కర్రోళ్ల శేఖర్ గౌడ్ శుక్రవారం మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మినుకూరి బ్రహ్మానంద రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వ సలహాదారు మహ్మద్ అలీ షబ్బీర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ముఖ్య సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ ను హైదరాబాదులోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందజేసి ఘనంగా సన్మానించారు.రానున్న పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేయాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇందూరి శ్రీనివాస్ గౌడ్,ఇందూరి నరేష్ గౌడ్, అనాచి బాలనర్సు,అనాచి బాలకిషన్,ఇందూరి నారాగౌడ్, ఇందూరి నర్సాగౌడ్, దేవల రాజాగౌడ్, తొర్రోళ్ల నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## గుర్తుతెలియని మహిళ దారుణ హత్య

జయభేరి, రంగారెడ్డి:

రంగారెడ్డి జిల్లా మైలారుదేవుపల్లి పోలీసు పరిధిలోని కాటేదాన్ లో గుర్తు తెలియలి మహిళ దారుణంగా హత్యకు గురయ్యింది. స్పోర్ట్స్ కాంప్లెక్స్ వద్ద మహిళ తలపై బండరాయి మోది హతమార్చారు. మృతదేహాన్ని చూసిన స్థానికులు పోలీసులకు సమాచారమిచ్చారు. మైలర్ దేవ్ పల్లి పోలీసులుఘటన స్థలానికి చేరుకొని హత్యకు గురైన మహిళ వివరాలు సేకరించారు.

## సోషలిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా యునైటెడ్ పార్టీ లో చేరిక

- భారీ వర్షాలకు నష్టపోయిన రైతులకు ఎకరాకు 20,000 చొప్పున ప్రభుత్వం అందించాలి
- ఆరు గ్యారంటీ ల పథకాలను అర్హులైన పేద ప్రజలందరికీ అందే విధంగా ప్రభుత్వమే చర్య తీసుకోవాలి
- రైతులకు రైతు భరోసా, రైతు రుణమాఫీ, రైతు బీమా, అందించాలి
- ఎస్.పి.ఐ.యు పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బానోతు రవి




జయభేరి, కామారెడ్డి జిల్లా బ్యూరో :

గురువారం రోజు సోషలిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా యునైటెడ్ (ఎస్.పి.ఐ.యు) కామారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రోటరీ క్లబ్ లో ఏర్పాటు చేసిన జిల్లా కమిటీ సమావేశం పార్టీ జిల్లా కార్యదర్శి బానోతు రవి ఆధ్వర్యంలో ముఖ్య అతిథిగా పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోద్ర మౌని పురుషోత్తం, పార్టీ రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షులు ఎర్ర రాజేష్,మాట్లాడుతూ.. పార్టీ సిద్ధాంతాలు కార్యక్రమాలు నచ్చి నవ సమాజ స్థాపన కై, రాజకీయ సమ న్యాయం జరగాలంటే,బడుగు బలహీన వర్గాలు హక్కులు సాధించుకోవాలంటే, బహుజనులకు రాజ్యాధికారం రావాలంటే, అది ఎస్.పి.ఐ.యు పార్టీతోనే సాధ్యమవుతుందని పార్టీ నిరంతర కార్యక్రమాలు పోరాటాలు చూసి పేద ప్రజా కార్మిక పోరాటాలతో దూసుకుపోతున్న పార్టీ సిద్ధాంతాలతో కొనసాగుతున్న కార్యక్రమాలు నచ్చి సోషలిస్ట్ పార్ట్ ఆఫ్ ఇండియా యునైటెడ్ (ఎస్.పి.ఐ.యు) పార్టీకి ఆసీనులై కామారెడ్డి జిల్లా కు చెందిన వివిధ రాజకీయ కమ్యూనిస్టు పార్టీల ప్రజాసంఘాల జిల్లా నాయకులు 50 మందికి పైగా పార్టీలో లో చేరడం జరిగింది వారికి ఎస్.పి.ఐ.యు పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొద్రమోని పురుషోత్తం పార్టీ కండువా కప్పి ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్.పి.ఐ.యు పార్టీ రాష్ట్ర నాయకులు అర్ రామచందర్, రాష్ట్ర నాయకురాలు ఆర్ జాన్సీ, ఏఐడీఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు బీ.బానుప్రసాద్, గోవింద్ నాయక్, ఏఐడబ్ల్యుటియు జిల్లా అధ్యక్షులు బూర్క దేవరాజ్, ఏఐడిఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు శ్రీకాంత్, ఏఐడిఎంఎస్ జిల్లా అధ్యక్షురాలు విజయ, రేణుక, స్వప్న, దాసరి మహిపాల్, జిల్లా సహాయ కార్యదర్శి సత్యం చారి కామారెడ్డి నాయకులు సాయిరాం, తదితర 50 మంది నాయకులు పాల్గోన్నారు.

## రేపే అవిశ్వాస తీర్మానం

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో సమావేశం కామారెడ్డి బల్దియా రాజకీయం రసవత్తరంగా సాగింది
- అవిశ్వాసానికి సరిపడా కాంగ్రెస్ కౌన్సిలర్లు ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ



జయభేరి, కామారెడ్డి జిల్లా బ్యూరో :

అవిశ్వాసానికి సరిపడా కాంగ్రెస్ కౌన్సిలర్లు ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో సమావేశం కామారెడ్డి బల్దియా రాజకీయం రసవత్తరంగా సాగుతున్నది.మున్సిపల్ చైర్పర్సన్ నిట్టు జాహ్నవి పై ఇటీవల పలువురు కౌన్సిలర్లు అవిశ్వాస తీర్మానం చేస్తూ కలెక్టర్కు వినతిపత్రం సమర్పించారు.దీంతో అవిశ్వాస పరీక్షను ఈ నెల 30న చేపట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించడంతో ఆదిశగా ఏర్పాట్లు కొనసాగుతున్నాయి.పదవిని దుర్వినియోగం చేస్తూ అనేక అవినీతి అక్రమాలు చేశారని చాలా సార్లు ప్రతిపక్ష పార్టీలు ఫిర్యాదు చేశాయి.సొంత పార్టీ కౌన్సిలర్లు సైతం వీరి ఆగడాలపై వివరించారు.ఒక దశలో చైర్పర్సన్ను మార్చాల్సిందేనని పట్టుబట్టారు.ఈ సమయంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలో రావడం జరిగింది. దీంతో బిఆర్ఎస్ బిజెపి కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీలో చేరి కామారెడ్డి పట్టణ అని అభివృద్ధి చేసుకోవాలని బిఆర్ఎస్ మున్సిపల్ చైర్మన్ పై అవిశ్వాస తీర్మానం పెట్టి మాజీ మంత్రి ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కలిసి కామారెడ్డి అభివృద్ధికి సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా డిసిసి అధ్యక్షులు కైలా శ్రీనివాసరావు మరియు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## జాగృతి జిల్లా అధ్యక్షా పదవికి రాజీనామా

- శ్రీరామ్ వెంకటేష్ కాంగ్రెస్ కండువా కప్పినా రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ

జయభేరి, కామారెడ్డి జిల్లా బ్యూరో, మార్చ్ 29 :

కామారెడ్డి జిల్లా జాగృతి యువజన విభాగం జిల్లా అధ్యక్షులు శ్రీరామ్ వెంకటేష్ బిఆర్ఎస్ పార్టీ,జాగృతి జిల్లా అధ్యక్షా పదవికి రాజీనామా చేసి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ గారి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరటం జరిగింది.కాంగ్రెస్ పార్టీలో చేరిన వెంకటేష్,యువకులు పెద్దబాచ్చగారి నవీన్ రెడ్డి,తాటిపాముల నితీష్ గౌడ్ లకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ప్రభుత్వ సలహాదారు మాజీ మంత్రి షబ్బీర్ ఈ కార్యక్రమంలో భిక్నూర్ మండల అధ్యక్షులు భీంరెడ్డి,టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇంద్రకరణ్ రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు చంద్ర కాంత్ రెడ్డి,ఎంపీపీ గాల్ రెడ్డి,ఎన్ఆర్ఐ సెల్ జిల్లా అధ్యక్షులు సుధాకర్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సుదర్శన్,కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు లింగారెడ్డి తతిదరులు పాల్గొన్నారు.



## ఘనంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

జయభేరి, ఇల్లందు :

ఇల్లందు నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో శుక్రవారం పార్టీ 42 ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా నియోజకవర్గ ఇంచార్జి ముద్రగడ వంశీ ఎన్టీఆర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 42 సంవత్సరాల క్రితం హైదరాబాద్ కేంద్రంగా బడుగు బలహీన వర్గాలకు బాసటగా స్వర్గీయ నందమూరి తారకరామారావు పార్టీకి అంకురార్పణ చేసారన్నారు. బీసి,యస్సీ,యస్టీ లకు రాజ్యాధికారం కల్పించే లక్ష్యంతో నాడు ఎన్టీఆర్ పెట్టిన పార్టీ నేటికీ బడుగు బలహీన వర్గాల మదిలో చెరగని ముద్రవేసిందన్నారు. పేదవాడు అర్ధాకలితో అలమటిస్తున్న తరుణంలో రెండు రూపాయలకే కిలో బియ్యం అందించి పేదవారి ఆకలి తీర్చారన్నారు. సగం ధరకే జనతా వస్త్రాలు, అందరికీ పక్కా ఇళ్ల నిర్మాణం తదితర సంక్షేమ పథకాలు అందించారన్నారు. సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అనే నినాదంతో ఏర్పడిన పార్టీ రాబోయే రోజుల్లో తెలంగాణలో పూర్వ వైభవం దిశగా అడుగులు వేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు శ్యామ్ తివారి, కారు నర్సన్న, అయ్యోరి నాగరాజు, చాందావత్ రమేష్ బాబు, మట్టల రత్నాకర్, దాసరి గోపాలకృష్ణ, దేవరకొండ నవీన్, ముక్కు శ్రీవేద్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం



జయభేరి, కామారెడ్డి జిల్లా బ్యూరో, మర్చి 29 :

కామారెడ్డి జిల్లాలోని భిక్కనూర్ మండలం కాచాపూర్ గ్రామంలో మాజీ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ నిరుపేద కుటుంబానికి నిమ్మరాజు రేఖకు సొంత ఖర్చులతో పెళ్లికి కావలసిన స్టీల్ సామాను,వంట సామాను గురువారం అందజేశారు. వారి కుటుంభానికి ప్రభుత్వ విప్ సానుభూతి తెలిపి,గంప గోవర్ధన్ కు ఎల్లవేళలా రుణపడి ఉంటామని కాచాపూర్ గ్రామ ప్రజల తరపున ధన్యవాదాలు తెలిపారు.

## తాళం వేసిన ఇంట్లో దొంగతనం చేసిన దుండగులు



జయభేరి, కామారెడ్డి జిల్లా బ్యూరో, మార్చ్ 29 :

కామారెడ్డి పట్టణంలోని ఆదర్శనగర్ కాలనీలో దొంగలు బీభత్సం సృష్టించారు. తాళం వేసిన ఇంట్లో చొరబడి బీరువాలో ఉన్న 4 తులాల బంగారంతో పాటు రూ.20 వేల నగదు ని ఎత్తుకెళ్లారు.ఇంటి యజమాని యాదమ్మ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## పెద్ద మల్లారెడ్డి గ్రామంలో పోలీసులు కవాతు

కామారెడ్డి డి.ఎస్.పి నాగేశ్వరరావు



జయభేరి, కామారెడ్డి జిల్లా బ్యూరో, మార్చి 29 :

కామారెడ్డి జిల్లాలోని భిక్కనూర్ మండలంలోని పెద్ద మల్లారెడ్డి గురువారం గ్రామంలో పోలీసులు కవాతు నిర్వహించారు. కామారెడ్డి డి.ఎస్.పి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో కేంద్ర బలగాల పోలీసులు గ్రామంలోని పలు కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల దృష్ట్యా ప్రజలందరూ నిబంధనలు పాటించాలన్నారు. ఆయనతో పాటు బిక్కనూర్ సిఐ సంపత్ కుమార్, ఎస్సై సాయి కుమార్, రాంజంపేట ఎస్సై సంపత్, సిబ్బంది పాల్గొన్నారు.




## ఎన్ఎస్ఎస్ వాలంటీలా కు రక్తదానం చేసినందుకు అవార్డు

- తెలంగాణ గిరిజన గురుకుల రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ అమర్ సింగ్

**జయభేరి, కామారెడ్డి జిల్లా బ్యూరో, మార్చ్ 29 :**

తెలంగాణ గిరిజన గురుకుల రెసిడెన్షియల్ డిగ్రీ పురుషుల కళాశాల కామారెడ్డి,ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో గత వారం రోజులుగా చిన్న మల్లారెడ్డి గ్రామంలో ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంప్ నిర్వహించబడింది.ఈ స్పెషల్ క్యాంపు లో భాగంగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ ఎన్నో సేవా కార్యక్రమాలను చిన్న మల్లారెడ్డి గ్రామంలో నిర్వర్తించారు.ఉదాహరణకు క్లీన్ అండ్ గ్రీన్,సైబర్ సెక్యూరిటీ అవేర్నెస్ ప్రోగ్రాం ,మెడిటేషన్ క్లాస్సెస్,గేమ్స్,వాటర్ మేనేజ్మెంట్ ,అవాయిడ్ ప్లాస్టిక్ ర్యాలీ,ఇంటింటి సర్వేలతో పాటుగా బ్లడ్ డొనేషన్ క్యాంపును కూడా నిర్వహించారు.ఈ బ్లడ్ డొనేషన్ క్యాంపులో 27 యూనిట్ల రక్తాన్ని సేకరించి గవర్నమెంట్ ఏరియా హాస్పిటల్ కి అందజేయబడింది.ఈ స్పెషల్ క్యాంపు ముగింపు సందర్భంగా తెలంగాణ గిరిజన గురుకుల రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ అమర్ సింగ్ విచ్చేసి ఈ సేవా భావాన్ని జీవితాంతం కొనసాగించాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు.విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి ఎం.రామలక్ష్మి మరియు లెక్చరర్స్ లావణ్య,మోహన్ పాల్గొన్నారు.

## బిజెపి పార్టీ శానంపూడి సైదిరెడ్డి ముఖ్య సమావేశం

**జయభేరి, దేవరకొండ :**

నియోజకవర్గం ముఖ్య నాయకుల సమావేశం స్థానిక పిపిఆర్ ఫంక్షన్ హాల్లో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి నల్లగొండ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి విచ్చేసి మాట్లాడడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పది సంవత్సరాలుగా నరేంద్ర మోడీ దేశ ప్రజల కోసం చేసిన మంచి పనులు సంక్షేమ పథకాలు ఈ ఎన్నికలలో బిజెపి విజయానికి నాంది అని దేశంలో ఈసారి 400 సీట్లు భారతీయ జనతా పార్టీ గెలవడం ఖాయమని అందులో మన నల్లగొండ పార్లమెంటు కూడా ఉండడం కోసం మనందరం కలసికట్టుగా నల్లగొండ పార్లమెంటుపై కాషాయం జెండా ఎగరవేయడం కోసం పనిచేద్దామని గతంలో నల్లగొండ పార్లమెంటు నుండి ప్రాతినిధ్యం వహించిన ఏ పార్లమెంటు సభ్యుడు కూడా నల్లగొండ వెనుకబాటుతనం గురించి నల్లగొండ జిల్లాలో ఉన్నటువంటి కరువు కాటకాల గురించి పార్లమెంట్ స్థాయిలో పెద్దల దృష్టికి తీసుకుపోవడంలో పూర్తిగా విఫలమయ్యారని ఈసారి బిజెపి అభ్యర్థిని అయిన నన్ను గెలిపిస్తే తప్పకుండా నల్లగొండ పార్లమెంటు ప్రతిష్టతను ఢిల్లీలో వినిపిస్తానని మూడవసారి నరేంద్ర మోడీ గారిని ప్రధానమంత్రిని చేయడంలో నల్లగొండ పార్లమెంటు ప్రాతినిధ్యం కూడా అవసరమని 550 సంవత్సరాల అయోధ్య రామ మందిరం సాకారం చేసిన నరేంద్ర మోడీ కి ఓటు ద్వారా ఒక గొప్ప బహుమతిని ఇవ్వాలని నల్లగొండ పార్లమెంటు ప్రజలకు దేవరకొండ నియోజకవర్గ ప్రజలకు విన్నవించుకుంటున్నాను నల్లగొండ పార్లమెంటు నుండి నన్ను గెలిపిస్తే నల్లగొండ పార్లమెంటు పరిధిలో కేంద్ర ప్రభుత్వం ద్వారా తేవలసినటువంటి అన్ని ప్రాజెక్టులు తీసుకువచ్చి నల్లగొండలో అభివృద్ధి చేస్తానని కాంగ్రెస్కు ఓటు వేస్తే మన ఓటు అక్కరకు రాకుండా పోతుందని దేశంలో మొత్తం కలిపినా కూడా 42 50 సీట్లు గెలిచే పరిస్థితిలో కూడా కాంగ్రెస్ పార్టీ లేదని టిఆర్ఎస్ పార్టీ పూర్తిగా రాష్ట్రంలో ఉనికిని కోల్పోయిందని టిఆర్ఎస్ పార్టీని నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరని కావున కేంద్రంలో అధికారంలోకి వచ్చే పార్టీ బిజెపి పార్టీకి కమలం పువ్వు గుర్తుకు మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించడంలో మీరందరూ కూడా భాగస్వాములు కావాలని దేవరకొండ నియోజకవర్గ ప్రజలను కోరుతున్నాను.





ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి దేవరకొండ నియోజకవర్గం కన్వీనర్ A T కృష్ణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కర్నాటి సురేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి చెనముని రాములు, ఉపాధ్యక్షులు వానం నరేందర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి వస్కుల సుధాకర్, రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ నరసింహారావు మాజీ పార్లమెంట్ కన్వీనర్ నక్క వెంకటేష్ యాదవ్ పట్టణ అధ్యక్షులు గుండాల అంజయ్య, సాంబశివుడు మండల అధ్యక్షులు చివర్ల రమేష్ ,సాంబశివుడు జిల్లా కార్యవర్గ సభ్యులు రెడ్డి శంకర్, తిరుపతి గౌడ్, వట్టెపు గోవర్ధన్, తదితర బిజెపి నాయకులు పాల్గొనడం జరిగింది.

## సైబర్ క్రైమ్ కి ఫిర్యాదు చేసిన బ్యాంకు సిబ్బంది

6,99,900/- వ్యక్తి ఖాతా నుండి గల్లంతు



**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ మండల పరిధిలోని పంజాబ్ నేషనల్ బ్యాంక్ ముదిగొండ శాఖలో ఓ ఖాతాదారుని అకౌంట్ నుండి 6,99,900/ గల్లంతయ్యాయి. ముదిగొండ గ్రామానికి చెందిన మారుపాకల బాలయ్య ఖాతా నుండి నుండి అక్షరాల ఆరు లక్షల తొంబై తొమ్మిది వేల తొమ్మిది వందల రూపాయలు శుక్రవారం రెండు విడతల్లో గల్లంతయ్యాయి. బాలయ్య చరవానికి సందేశం రావడంతో బ్యాంకుకు పరుగులు తీశారు. బ్యాంకు సిబ్బందిని సంప్రదించగా ఆన్లైన్ ఫ్రాడ్ జరిగిందని, సైబర్ క్రైమ్ కి ఫిర్యాదు చేయడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ గుండా శ్రీధర్ మాట్లాడుతూ సైబర్ నేరాల పట్ల ప్రజలు, విద్యార్థులు, యువత పూర్తిగా అవగాహన కలిగి ఉండి, తగు జాగ్రత్తలు తీసుకోవాలని,ప్రజలు తమ వ్యక్తిగత, బ్యాం కింగ్ వివరాలు అపరిచితులతో పంచుకోవద్దని సూచించారు. ఫోన్లలో ఓటీపీ, ఓఎల్ఎక్స్, పేటీఎం, గూగుల్ పే, ఫోన్ పే, కేవైసీలను అప్డేట్ చేయమని వచ్చే మెసేజ్లకు స్పందించకూడదన్నారు.

## జహీరాబాద్ పార్లమెంట్ బీజేపీ ఖాతాలో పడడం ఖాయం

- నరేంద్ర మోదీ మరో సారి ప్రధాన మంత్రి అవుతారు
- గ్యారెంటీ లతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఆ గ్యారంటిలనే మరిచింది
- తెలంగాణలో ఎక్కువ సంఖ్యలో సీట్లు బీజేపీ గెలుస్తుంది
- కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి

**జయభేరి, కామారెడ్డి జిల్లా బ్యూరో:**



కామారెడ్డి జిల్లా కేంద్రంలో బీజేపీ జహీరాబాద్ ఎన్నికల కార్యాలయాన్ని కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా కాటిపల్లి వెంకట రమణ రెడ్డి మాట్లాడుతూ జహీరాబాద్ పార్లమెంట్ బీజేపీ ఖాతాలో పడడం ఖాయం అని,మూడో సారి బిబి పాటిల్ పార్లమెంట్ సభ్యులుగా గెలిచి పార్లమెంటులో అడుగు పెడతారని అన్నారు.నరేంద్ర మోదీ మరో సారి ప్రధాన మంత్రి అవుతారని జోస్యం చెప్పారు.తెలంగాణ ఆసెంబ్లి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గ్యారెంటీ లతో అధికారంలోకి వచ్చిందని,కానీ కాంగ్రెస్ ఆ గ్యారంటిలనే మరిచిందని అన్నారు.తెలంగాణలో ఎక్కువ సంఖ్యలో సీట్లు బీజేపీ గెలుస్తుందని,పార్టీ సస్తాగతంగా భలం పెరిగి 35 శాతం ఓట్లు సాధిస్తుందని అన్నారు.



## అక్కంపల్లి యొర్దాను ప్రార్థన మందిరములో పండుగ

**జయభేరి, పీఏ పల్లి :**

అక్కంపల్లి గ్రామములోనీ యొర్దాను ప్రార్థన మందిరములో శుభ శుక్రవారము (Good Friday) పండుగ గొప్పతనము గూర్చి, అలనాడు యేసు సిలువ మరణము కు అప్పగించుకొనుట,కల్వరి సిలువలో యేసు పలికిన ఏడు మాటల గురించి ధ్యానముతో ఆరాధించి, ద్యానించుటకు చర్చి పాస్టర్ Dr. గంధం పాల్ రంజితం హాజరై, మాట్లాడుతూ సర్వపాప పరిహారో రక్త ప్రోక్షణం అవశ్యకం తద్ రక్తం పరమాత్మేనా పుణ్యదాన బలియాగం అని తెలిపిన వేద గ్రంధాల ప్రకారం యేసు రక్తము ప్రతి పాపము నుండి మనలను పవిత్రులునుగా చేయును .లోక పాపముల నిమిత్తము ప్రాయశ్చిత్తము కొరకు యేసు భూమధ్య పురముగా ఉన్న ఇశ్రాయేల్ దేశములోని కేంద్ర బిందువైన కల్వరి కొండపైన లోకమంతటి కొరకు తన పరిశుద్ధ రక్తమును చిందించి, మరణించి మనకు అందరికీ రక్షణ కలుగజేశారని తెలిపారు. ఇది ఒక జాతి,కుల, మత, దేశానికి సంబందించినది కాదని, సమస్త జనులు గుర్తెరిగి యేసు క్రీస్తును ఒప్పుకొని,స్వీకరించాలని తెలిపారు.ఇందులో సంఘ పెద్దలు,సంఘస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవాల కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బాలునాయక్

**జయభేరి, చింతపల్లి :**



తిదేడు (వేంకటం పెంట) గ్రామంలో శ్రీశ్రీశ్రీ భవాని రామలింగేశ్వర స్వామి వార్ల వార్షిక (జాతర) బ్రహ్మోత్సవాల కార్యక్రమంలో పాల్గొని వేద పండితుల చేత ప్రత్యేక పూజలు నిర్వహించిన దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్. ఆ స్వామీ వారి దీవెనలు ఎల్లప్పుడూ దేవరకొండ నియోజకవర్గ ప్రజలపై ఉండాలని ఆకాంక్షించారు. తదనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే ని శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవాలయ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ భవాని పవన్ కుమార్, మండల పార్టీ అధ్యక్షులు అంగిరేకుల నాగభూషణం, Ex జెడ్పీటీసీ హరి నాయక్, Ex సర్పంచ్ జితేందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్, గ్రామ శాఖ అధ్యక్షులు శంకర్ యాదవ్, సిరాజ్ ఖాన్ మున్సిపల్ చైర్మన్ అల్లంపల్లి నరసింహా, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సిరం దాసు కృష్ణయ్య, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కిన్నెర హరి కృష్ణ, గుణమోని కొండల్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## కడియంపై గులాబీనేతల ఫైర్

**జయభేరి, వరంగల్, మార్చి 29**

స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఓ చీడ పురుగు అని వరంగల్ బీఆర్ఎస్ నేతలు మండిపడ్డారు. వరంగల్లో మీడియా సమావేశం పెట్టిన బీఆర్ఎస్ నేతలు కిడయంపై తీవ్ర విమర్శలు చేశారు. బీఆర్ఎస్ పార్టీలో కడియం శ్రీహరి పదేండ్ల కాలంలో ఎన్నో పదవులు అనుభవించారని పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. ఆ గౌరవం కేసీఆర్ కల్పించారన్నారు. శనివారం స్టేషన్ ఘన్పూర్లో మీటింగ్ పెడుతున్నాం. మీరు లేనప్పుడే స్టేషన్ ఘన్పూర్లో కేసీఆర్ నాయకత్వంలో గులాబీ జెండా ఎగిరింది. 2001లో పార్టీ పుట్టినప్పుడే అన్ని మండలాల్లో ఎంపీపీలు, జడ్పీటీసీలు గెలిచాం. గులాబీ కోటలో చీడ పురుగుల్లా వచ్చి..కోటను నాశనం చేసేందుకు, కార్యకర్తలను ఇబ్బంది పెట్టారని మండిపడ్డారు. శనివారం స్టేషన్ ఘన్పూర్ మీటింగ్ బ్రహ్మాండంగా సక్సెస్ అవుతుంది. అందరూ కేసీఆర్ వెంటే ఉంటారు అని సుదర్శన్ రెడ్డి స్పష్టం చేశారు. పదేండ్ల కాలంలో ఏ ఒక్క రోజు కూడా కడియం ఖాళీ లేరు. ఉప ముఖ్యమంత్రిగా, ఎమ్మెల్సీ, ఎంపీగా అవకాశం ఇచ్చారు కేసీఆర్. పార్టీ నాయకులు అహర్నిశలు కష్టపడి, పని చేసి ఎంపీగా గెలిపించారు. ఇతర నాయకులు మీ కోసం ఎంతో త్యాగం చేశారు. ఆత్మ విమర్శ చేసుకోవాలి. మీరు టీఆర్ఎస్లోకి వచ్చినప్పుడు మీతో పది మంది కూడా రాలేదు. ఇవాళ మీతో పది మంది కూడా రారు. నిత్యం విలువల గురించి మాట్లాడటం బంద్ పెట్టాలి. మీరే పునీతులు అని ఇతరులు అపవిత్రులు అనే మాటలు ఇక చెల్లవు అని కడియం శ్రీహరిని పెద్ది సుదర్శన్ రెడ్డి హెచ్చరించారు.కడియం శ్రీహరి కోసం బీఆర్ఎస్ చాలా మంది నాయకులను కోల్పోయిందని మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ విమర్శించారు.సిట్టింగ్ ఎమ్మెల్యే రాజయ్యను కాదని కడియానికి స్టేషన్ ఘన్పూర్ టికెట్ను బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఇచ్చారని చెప్పారు. పార్టీ నేతలతో కలిసి ఆయన వరంగల్లో మీడియాతో మాట్లాడారు. ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి పార్టీ మారాలన్నారు.కడియం శ్రీహరికి ప్రజాబలం ఉంటే రాజీనామా చేసి గెలవాలని డిమాండ్ చేశారు. కడియం ఏ పార్టీలో ఉన్నా కార్యకర్తలను అణచివేశారని ఆరోపించారు. ఆయన ఎంతో మందిని బలిపశువులను చేశారని విమర్శించారు.కడియం కావ్య తీరు బాధ కలిగించిందని బీఆర్ఎస్ నేతలు చెప్పారు. శ్రీహరి నమ్మక ద్రోహి అని ఆగ్రహం వ్యక్తంచేశారు.

## కార్పొరేషన్ లో మహిళలకు అవకాశం కల్పించాలి



**జయభేరి, కాచిగూడ :**

రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ఏర్పాటు చేసిన ఈబీసీ, రెడ్డి, వైశ్య, బ్రాహ్మణ కార్పొరేషన్లకు చైర్మన్లుగా ఆయా వర్గాలకు చెందిన మహిళలను నియమించాలని ఓబీసీ సెంట్రల్ కమిటీ చైర్పర్సన్ ఏం భాగ్యలక్ష్మి కాంగ్రెస్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈబీసీ కార్పొరేషన్ ఏర్పాటు కోసం గత 15 సంవత్సరాలుగా ఈబీసీ సెంట్రల్ కమిటీ చైర్ పర్సన్ చెప్యాల లతా రెడ్డి ఎంతో పోరాటం చేశారని అన్నారు. శుక్రవారం కాచిగూడ ఈబీసీ కార్యాలయంలో లతారెడ్డిని ఆమె ఘనంగా సత్కరించి, రేవంత్ రెడ్డి మహిళలను గుర్తించి ప్రభుత్వంలో పార్టీలో అవకాశం కల్పించాలని కోరారు.

## మేయర్, డిప్యూటీమేయర్లపై ఎన్నికల కోడ్ పిర్యాదు

**జయభేరి, మేడ్చల్:**

మేడ్చల్ జిల్లా జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ లో జి.ప్రభాకర్ ఎంసిసి టీం వన్ అధికారి ఫిర్యాదు మేరకు జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ డి శాంతి కోటేష్ గౌడ్ డిప్యూటీ మేయర్ శ్రీనివాస్ గుప్తా, కార్పొరేటర్స్ వార్డ్ నెంబర్ 9 ,22 ,21 ,4 అండ్ 6 వార్డుల యొక్క కార్పొరేటర్ల పైన ఎలక్షన్ కోడ్ ఉన్నప్పటికీ బుధవారం రోజున ఆసరా పెన్షన్ పంపిణీ, చలివేంద్రాలు ఏర్పాటు చేసి ఎలక్షన్ కోడ్ ఉల్లంఘించినారు అని ఫిర్యాదు రాగా వారిపై జవహర్ నగర్ పోలీసులు కేసు నమోదు చేసారు.


## కాలనీ సమస్యలపై పర్యటించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి

**జయభేరి, ఉప్పల్ :**

ఉప్పల్ డివిజన్ శ్రీ రమణపురం కాలనీలోని ఇండస్ట్రియల్ ఏరియా లో శాసనసభ్యులు శ్రీ బండారి లక్ష్మా రెడ్డి పర్యటించారు. ఇండస్ట్రియల్ ఏరియా నుంచి వచ్చే మురికి నీటి పైప్ లైన్ పగిలి కాలనీ లో స్తంభించిపోవటం తో అనారోగ్యం, భరించలేని వాసన పాలతున్న కాలనీ వాసుల సమస్య మేరకు స్వయంగా పర్య వేక్షించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాలనీ లో ఉన్న సమస్యలను అతి త్వరలొనె పరిష్కరిస్తానని సంబందిత అధికారులతో మట్లాడారు. ఎమ్మెల్యే మాటలకూ వారు ఇచ్చిన హామీలకు, ప్రత్యేక దృష్టికి, కాలనీ లోని ప్రజలు ధన్యవాదాలు తెలిపి ఆనందముతో హర్షం వ్యక్తం చెసారు. కార్యక్రమం లో కాలనీ జనరల్ సెక్రటరీ జి. బి.సాయి, రత్నాకర్ కాలనీ గౌరవ అధ్యక్షులు, ప్రతాప్ రెడ్డి, చిన్నా రెడ్డి, లక్ష్మా రెడ్డి, స్వర్ణ జ్యోతి, నరేష్, సాయిలు, తదితరులు పాల్గొన్నారు.










# మేడమ్ టుస్సాడ్స్‌లో బన్నీ మైనపు బొమ్మ..

'పుష్ప'తో పాన్ ఇండియా ఇమేజ్ సొంతం చేసుకున్న అల్లు అర్జున్, ఆ సినిమాతోనే ఉత్తమనటుడిగా జాతీయ అవార్డును అందుకొని, తెలుగులో ఆ క్రెడిట్ సాధించిన తొలి హీరోగా నిలిచారు. ఆరుసార్లు ఫిల్మ్‌ఫేర్ అవార్డులు అందుకున్నారు. ప్రస్తుతం అభిమానులకు ఆయన ఐకాన్ స్టార్. ఇప్పుడు బన్నీ కీర్తికిరీటంలోకి మరో కలికితురాయి వచ్చి చేరింది. ప్రపంచప్రఖ్యాతి చెందిన వారి మైనపు బొమ్మలను ఏర్పాటు చేసే ప్రతిష్టాత్మక మ్యూజియం దుబాయ్‌లోని బ్లూ వాటర్స్ దగ్గర ఉన్న మేడమ్ టుస్సాడ్స్. ఆ మ్యూజియం వారు టాలీవుడ్ హీరో అల్లు అర్జున్ మైనపు బొమ్మను తమ మ్యూజియంలో ఏర్పాటుచేశారు. ఈ బొమ్మను చూడటానికి మీడియా వారితోపాటు ఎంతోమంది ఇన్‌ఫ్లూయెన్సర్స్ మ్యూజియంకు లైన్ కట్టారు.

ఈ మైనపు బొమ్మ పర్‌ఫెక్ట్‌గా రావడానికి అల్లు అర్జున్ నుంచి 200 రకాల కొలతలను సేకరించామని సంస్థ జనరల్ మేనేజర్ తెలిపారు. ఈ మ్యూజియంలో మైనపుబొమ్మ ఏర్పాటు చేయడం పెద్ద గౌరవం అని, ఈ గౌరవం పొందిన తొలి సౌత్ ఇండియన్ నటుడు అల్లు అర్జునే అని వారు తెలిపారు. రీసెంట్‌గా అల్లు అర్జున్ కూడా తన మైనపు బొమ్మను సందర్శించి, నిజంగా తనను తాను అద్దంలో చూసుకుంటున్నట్టు ఉందని, రియలిస్టిక్‌గా చేశారని సంస్థవారిని ప్రశంసించారు.



# రౌడీ హీరోది ప్రేమ వివాహమేనట!

ఏ విషయంలోనైనా సరే సూటిగా తన అభిప్రాయాల్ని వ్యక్తం చేస్తారు అగ్ర హీరో విజయ్ దేవరకొండ. దాపరికం లేకుండా ఉన్నది ఉన్నట్లుగా మాట్లాడటం ఆయన నైజం. ప్రస్తుతం విజయ్ దేవరకొండ తన తాజా చిత్రం 'ఫ్యామిలీస్టార్' ప్రమోషన్ కార్యక్రమాల్లో బిజీగా ఉన్నారు. ఈ సందర్భంగా తమిళనాడులో ఏర్పాటు చేసిన ఓ సమావేశంలో సినిమా విశేషాలతో పాటు తన వ్యక్తిగత జీవితానికి సంబంధించిన పలు విషయాలపై విజయ్ దేవరకొండ మాట్లాడారు. పెళ్లి గురించి అడిగిన ప్రశ్నకు బదులిస్తూ 'నేను ప్రేమ వివాహమే చేసుకుంటా. పెళ్లి చేసుకొని తండ్రి కావాలని ఉంది. అయితే నా పెళ్లికి ఇంకా టైముంది. నేను పెళ్లాడబోయే అమ్మాయి నా పేరెంట్స్‌కు తప్పకుండా నచ్చాలి' అన్నారు. ప్రస్తుతం ఆయన కామెంట్స్ సోషల్‌మీడియాలో వైరల్‌గా మారాయి. తమిళంలో కూడా కొన్ని కథలు విన్నానని, త్వరలో ఆ సినిమాలు కార్యరూపం దాల్చుతాయని విజయ్ దేవరకొండ తెలిపారు. తమిళనాడులో ఈ సినిమాను 250 థియేటర్లలో విడుదల చేస్తున్నామని నిర్మాత దిల్‌రాజు పేర్కొన్నారు. పరశురామ్ దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రం ఏప్రిల్ 5న ప్రేక్షకుల ముందుకురానుంది. 'గీత గోవిందం' వంటి బ్లాక్‌బస్టర్ హిట్ తర్వాత విజయ్ దేవరకొండపరశురామ్ కాంబినేషన్‌లో వస్తున్న చిత్రమిదే కావడంతో ఈ సినిమాపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొని ఉన్నాయి.



# దాన్నే నిజం అనుకుంటే ఎలా?

'తెరపై కనిపించేవన్నీ నిజాలు కావు. కేరక్టర్ పండించే క్రమంలో సాటి నటుడితో కాస్త క్లోజ్‌గా ఉంటాం. అది వృత్తి ధర్మం. దాన్నే నిజం అనుకుంటే ఎలా?' అంటూ చిరుబురులాడింది ఢిల్లీ భామ రాశీఖన్నా. సిద్ధార్థ్ మల్హోత్రాతో కలిసి ఆమె నటించిన 'యోధ' చిత్రం ఇటీవలే విడుదలై మిక్స్‌డ్ టాక్ తెచ్చుకుంది. ఈ సినిమాలో సిద్ధార్థ్‌మల్హోత్రతో రాశీఖన్నా స్క్రీన్ కెమిస్ట్రీపై బాలీవుడ్ మీడియాలో తీవ్రమైన చర్చ నడుస్తున్నది. కొందరు నెటిజన్స్ అయితే, వీరిద్దరూ ప్రేమలో ఉన్నట్టు రాసేస్తున్నారు. తాజాగా ఈ వ్యవహారంపై రాశీఖన్నా స్పందించింది. 'నేను ఇంట్రావర్ట్. సిద్ధార్థ్ మల్హోత్రా కూడా ఇంట్రావర్ట్. ఇద్దరివీ త్వరగా కలిసే మనస్తత్వాలు కావు. ఇద్దరం ఢిల్లీకి చెందిన వారమే. దాంతో మా ప్రాంతం గురించి మాట్లాడుకునేవాళ్లం. అది కూడా అరుదుగానే. పైగా మేమిద్దరం పరిచయస్తులం కూడా కాదు. ఇక కెమెరా ముందుకొస్తే పాత్రోచితంగా నటించడం మా బాధ్యత. 'యోధ'లో కథ అవసరం మేర నటించాం. తెరపై మా ఇద్దరి కెమిస్ట్రీ బావుందంటే, బయట కూడా అలాగే ఉంటాం అని కాదు. మా హద్దులు మాకు తెలుసు. మీ హద్దుల్లో మీరుంటే మంచిది' అంటూ ఘాటుగా స్పందించింది రాశీఖన్నా

Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com